నిఘా పెంచి మాదక ద్రవ్యాలు అరికట్టాలి

కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో మాదక ద్రవ్యాలను అరికట్టుటకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిఘా అధికం చేయడం మాత్రమే కాకుండా వాహనాలను ఆకస్మిక తనిఖీలను చేపట్టడం వలన మరింత ప్రయోజన కరంగా ఉంటుందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో కనీసం 5 వందల సీసీ కెమెరాలు సమకూర్చాలన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారంను ప్రజలు 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు అందించాలని కోరారు. ఆర్టీసీ బస్సులలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి వివరాలతో అవగాహన పోస్టర్లను పెట్టాలని అన్నారు. పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి మాధవ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం అధిక మొత్తంలో జరుగుతున్న హాట్ స్పాట్ లను గుర్తించామన్నారు. ఈ మేరకు 21 పోలీస్‌స్టేషన్లో పరిధిలో 7,841 మంది ప్రజలు పాల్గొని స్పందన అందించారన్నారు. డ్రోన్ సర్వేలను నిర్వహిస్తున్నామని, విద్యా ర్థులకు స్వయం రక్షణ పద్ధతులు నేర్పించడం, పాఠశాలల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక క్లబ్బులను ఏర్పాటు జరుగుతుందన్నారు. జనవరి నుండి మే వరకు మాదకద్రవ్యాలకు సంబంధించి 11 కేసులను నమోదు చేశామని, ఇందులో 1875 కేజీల గంజాయి రవాణా జరిగిందన్నారు. రవాణా శాఖ అధికారి ఎం.శశికుమార్ మాట్లాడుతూ రవాణా శాఖ వాహనాల తనిఖీలు నిర్వహి స్తుందని, 199 కేసులను బుక్ చేయడం జరిగిందని చెప్పారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో నవోదయం రెండవ దశ పగడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. 27 గ్రామాలను నాటు సారా రహిత గ్రామాలుగా ప్రకటించామని, సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, ఎఎస్పీ అంకిత సురాన, పాలకొండ డిఎస్పీ ఎం. రాంబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి గయాజుద్దీన్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం. వినోద్ కుమార్, పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, అటవీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ నెల జూన్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే మే 31న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ఉదయం జిల్లాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. కలెక్టర్ పార్వతీపురం పట్టణంలోని ఇందిరా కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీలో ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం సదుద్దేశంతో పింఛన్లను పంపిణీ చేస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో 59.32 కోట్ల రూపాయలు పింఛన్లుగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిబ్బంది అనంత్ తదితరులు పాల్గొన్నారు.

డిఐఈఓ వై.నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-బెలగాం : నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డిఐఈఓ వై.నాగేశ్వ రరావును ప్రభుత్వ జూని యర్ లెక్చరర్స్ అసోసియే షన్, పార్వతీపురం మన్యం జిల్లా తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తెర్లి రవికుమార్, ఎస్.శ్రీనివాసరావు, ఆకుల రాజు, భాస్కరరావు, సత్యానంద్, శివప్రసాద్ పాల్గొన్నారు.

ఒక్కరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర-కొమరాడ: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి వికలాంగులకు వితంతులకు 60 సంవత్స రాలు దాటిన పైబడి ప్రతి ఒక్కరికి ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వం విప్ తోయక జగదీశ్వర్ ఆదేశాల ప్రకారం శనివారం విక్రం పురం పంచాయతీలో అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవ కోటి వెంకట్ నాయుడు చేతులమీదులుగా వృద్ధులకి టెన్షన్ పంపిణీ చేశారు అలాగే అర్థం గ్రామంలోకాలిశెట్టి శ్రీనివాసరావు మరికొన్ని గ్రామంలో కూటమినాయకులు పెన్షన్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పల్లి రామారావు అగ్రికల్చర్ మౌనిష సచివాలయం సిబ్బంది గణేషు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు గిరిజనుల మృతి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని శివారు గిరిజన పంచాయితీలు అయిన డీకే పట్నం - సంధి వలస గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గిరిజనులు ప్రాణాలు కోల్పోయారు. శనివారం మధ్యాహ్నం ఈ సంఘటన జరగగా ఘటనా స్థలంలోనే పీడిక అప్పన్న (50)అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తీవ్ర గాయాలు పాలైన మరో వ్యక్తికి సమీపంలో గల డోకి శీల పీహెచ్సీ కు తరలిస్తుండగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై సంతోషి తన సిబ్బందితో ప్రమాదం జరిగిన చోటికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు .అందిన వివరాల ప్రకారం సంధి వలస గ్రామానికి చెందిన పీడిక అప్పన్న తన బంధువుతో కలిసి ద్విచక్ర వాహనంతో డీకే పట్నం వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం బలంగా ఢీ కొట్టింది. దీంతో వాహనం నడుపుతున్న అప్పన్న అక్కడికక్కడే మృతి చెందగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బంధువు తీవ్ర గాయాలు పాలయ్యాడు. గ్రామస్తులు క్షతగాత్రుని వైద్య పరీక్షల కోసం డోకి సేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు తెలిపారు.

ప్రతి హామీ అమలు జరుగుతుంది

పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దిశగా చర్యలు జరుగుతున్నాయని, మరికొద్ది రోజుల్లో తల్లికి వందనం పథకం ప్రారంభోత్సవం జరుగుతుందని, అలాగే అర్హులైన వారికి పెన్షన్లు పంపిణీ ముందస్తుగానే చేపట్టడం కూటమి ప్రభుత్వం కార్యాచరణకి నిదర్శనమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. శనివారం మండలంలోని నర్సిపురం గ్రామంలో గల అర్హులకు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అర్హులైన వృద్ధులు వికలాంగులు వితంతువులు కళాకారులకు ప్రతినెలా ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పెన్షన్ సొమ్మును అందజేశారు. అంతేకాకుండా పెన్షన్ అందుకున్న పెన్షన్‌దారులతో మాట్లాడుతూ వారి కళ్ళల్లో ఆనందం కనిపించడం ,ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రూ.4000 లు పెన్షన్ అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. పేదలకు అండగా, పేదల పాలిట పెన్నిధిగా, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. పేదల అవసరాలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నమన్నారు. పేదల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తూ అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నాం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4 వేలు పింఛను మన రాష్ట్రంలోనే ఇస్తున్నామన్నారు. తీవ్ర అనారోగ్యంతో ఉండి, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను మంజూరు చేసే కార్యక్రమం కూటమి ప్రభుత్వమే చేస్తుందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్దే ప్రధాన అజెండాగా తమ ప్రభుత్వ%శీ% ముందుకు సాగుతుందనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గొట్టాపు వెంకటరమణ,కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి ఏడాది పాలన చేసిందని ఈ ఏడాదిలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆరోపించారు. ఏడాది పాలనకు నిరసనగా జూన్ 4న 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ప్రజల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోని దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఇటువంటి పాలనను ఎప్పుడూ చూడలేదని ఆయన వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ, వైసీపీ తలపెట్టిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లు తెరిపిస్తామని జోగారావు పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఏడాదిలోనే రాష్ట్రంపై రూ.1.49 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని, ఆ సొమ్మును దేనికి వినియోగించారో తెలియడం లేదని అలజంగి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మువ్వల సత్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వైస్ చైర్మన్ యిందుపూరు గున్నేస్వరరావు, జేపీటీసీ మామిడి బాబ్జీ, వైస్ ఎంపీపీలు సిద్దా జగన్నాథం, బి రవికుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు దాసరి నాగరత్నం, రాష్ట్ర పంచాయతీ విభాగం ప్రధాన కార్యదర్శి నడిమింటి రామకృష్ణ, నియోజకవర్గ స్థాయి 29 అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర స్థాయి 23 అనుబంధ విభాగాల ప్రతినిదులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు ఆడపిల్లల అభ్యున్నతికి అవరోధం

స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగరాధ

విశాలాంధ్ర-సాలూరు: బాల్య వివాహాలు ఆడపిల్లల అభ్యున్నతికి అవరోధకంగా నిలుస్తాయని, కావున బాల్య వివాహాలకు స్వస్తి చెప్పాలని స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగ రాధ అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని జీగిరాం గ్రామంలో మహిళలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు యుక్త వయస్సు రాకముందు వివాహం చేయడం నేరమన్నారు. అంతేకాకుండా పెళ్లి ఈడు రాక ముందు పెండ్లిచేస్తే వారి ఆరోగ్యం క్షీణించి అనేక దుష్ఫలితాలు కలుగుతాయన్నారు. ముఖ్యంగా చిన్న వయస్సులో వివాహం చెయ్యటంతో పిల్లలను కనేటప్పుడు గర్భ సంచి పరిపక్వత చెందక, పుట్టే పిల్లలు పలు సమస్యలతో పుడతారన్నారు. మాతా శిశు మరణాలు కూడా అధికమయ్యే అవకాశం అధికంగా ఉంటుందన్నారు. కావున ఆడ పిల్లలను లింగ వివక్షత చూపకుండా బాగా చదివించి వారి భవిష్యత్తుకు మంచి పునాదులు వేశాక పెళ్ళిళ్ళు చెయ్యాలన్నారు. మనమంతా కలిసి కట్టుగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పిద్దామన్నారు. ఈ విషయంలో మహిళలు చైతన్యం కావలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మహిళా మండలి నాయకులు గంగ,పైడితల్లి, సత్యవతి, కమల, శ్రీదేవి, రాజు,అప్పలనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్ ను ఉపయోగించుకోవాలి

విద్యుత్ శాఖ ఏడి

విశాలాంధ్ర కథనం కు స్పందన

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: గృహ అవసరాల కోసం ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్తును ఉపయోగించుకొని విద్యుత్తును పొదుపు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ శాఖ ఏడి అన్నారు. ఇటీవల విశాలాంధ్ర దినపత్రికలో ""వెలుగును ఇవ్వని సూర్య ఘర్"" కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ, ఫ్లికార్డ్ ప్రదర్శన నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం సోలార్ వ్యవస్థ పై ప్రజలకు ఎన్నో రాయితీలు కల్పిస్తుందని, ప్రతి ఇంటిపై కూడా సోలార్ రూఫింగ్ ఏర్పాటు చేసుకొని విద్యుత్తును ఉత్పత్తి చేయాలని అవగాహన కల్పిస్తూ మండల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. త్రీ కె వి, 2 కెవి సోలార్ ప్లేట్లను ప్రతి ఇంటి మెడపై రూఫింగా ఏర్పాటు చేసుకొని సౌర శక్తిని విద్యుత్ శక్తిగా మార్చుకొని గృహ అవసరాలు తీర్చుకోవాలని కోరారు. గృహ అవసరాలకు త్రీ కె.వి సోలార్ ప్లేట్లను ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం రూ.75 వేల వరకు సబ్సిడీ ఇస్తుందని అలాగే దీని మూలంగా లబ్ధిదారుడు కూడా ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. ఈ ర్యాలీలో పట్టణ, మండలానికి చెందిన విద్యుత్ ఏ ఈపి రామారావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకం

లిపరిశ్రమల పేరుతో రుణాలు పొంది మోసాలకు పాల్పడితే క్రిమినల్ కేసులులి

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తామని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా పరిశ్రమల అధికారులు, వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు, ట్రాన్స్కో , పొల్యుషన్ అధికారులతో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎం ఎస్ ఎం ఇలను ప్రోత్సహిస్తామన్నారు. పి.యం. విశ్వకర్మ, ఎం ఎస్ ఎం ఇ సర్వే, పి ఎంఇ జి.ఎ, దరఖాస్తులు స్వీకరణ, పథకాలు మంజూరు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై సమీక్షించారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వివిధ కేటగిరీలలో రుణాలు పొంది మోసాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా సక్రమంగా నిర్వహిస్తున్న పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ ప్రాంతాలలో మేళాలు నిర్వహించి పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న సహకారం, రాయితీల వివరాలపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జి. రవి శంకర్, సహాయ సంచాలకులు రమణారావు, ఎపిఐఎస్ఎఫ్ సి మేనేజర్ శ్రినాద్, వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యానవన అధికారి పి.రమేష్ కుమార్ రావు, నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి. రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

79 కేజీల గంజాయి తో వ్యక్తి అరెస్టు

కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ

విశాలాంధ్ర-కొయ్యూరు: మండల కేంద్రానికి శివారు గ్రామంలో కారు లో గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఒక వ్యక్తినీ అరెస్టు చేసి అతని నుంచి 79.47 కేజీల గంజాయని స్వాధీనం చేసుకున్నట్లుకొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు కొయ్యూరు మండలంలోని జీడి పాలెం పంచాయితీ ములకలపాడు గ్రామ శివారు నుంచి శుక్రవారం సాయింత్రం వేళలో గంజాయి అక్రమంగా తరలిస్తారనీ సమాచారం ఉందని ఎస్ఐ తెలిపారు. దీంతో ఆయా ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా అన్నమయ్య జిల్లా, పెద్దపాలెం గ్రామానికి చెందిన చినమేకల శ్రీనివాసులు ఒరిస్సా నుండీ కారులో బెంగుళూరు కు గంజాయి తరలిస్తూ పట్టుబడినట్టు ఎస్ ఐ తెలిపారు. దీంతో ముద్దయి నీ అరెస్టు చేసి కారు, గంజాయి నీ స్వాధీన పరచుకున్నట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 3,97,350 రూపాయిలు ఉంటుందన్నారు. అతని పై కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

45 వేల రూపాయల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర -మోతుగూడెం: ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎదుట వాహనాలు తనిఖీ నిర్వహించగా ఆరుగురు వ్యక్తులను (నిగిగంటి హరికృష్ణ, కంభంపాటి నవీన్, సద్దుపాటి రాజేష్, కుమ్మరి సిద్దు, చెప్పమడుగు సురేష్, పలవాయి అంజి) 15 కిలోలు గంజాయిని రెండు ద్విచక్ర వాహనాలపై తరలిస్తుండగా మోతుగూడెం పోలీస్ స్టేషన్ వద్ద పట్టుకున్నమని మోతుగూడెం ఎస్ఐ ఎస్కె సాదిక్ తెలియజేశారు. పట్టుబడిన ఆరుగురు వ్యక్తులను విచారించగా ఎక్కువ ధరకు అమ్ముకోవడానికి, సొంతంగా వాడుకోవడానికి తీసుకెళు న్నట్టు గుర్తించామన్నారు. ముద్దాయిలు సూర్యపేట మరియు పిడుగురాళ్ల ప్రాంతాలకు చెందినవారుగా గుర్తించామని తెలియజేశారు. పట్టుబడిన గంజాయి విలువ 45 వేల రూపాయలు ఉంటుందని,ముద్దాయిల దగ్గర నుంచి రెండు బైకులు,2 కీప్యాడ్ ఫోన్లు, రెండు ఆండ్రాయిడ్ ఫోన్స్ స్వాధీనం చేసుకుందామన్నారు. వారి మీద కేసు రిజిస్ట్రేషన్ చేసి రిమాండ్ కు తరలించామని తెలియజేశారు.

ఉపాధి బిల్లులు చెల్లించాలి : సీపీఐ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ఉపాధి కూలీలకు బకాయి పడ్డ ఉపాధి బిల్లులు చెల్లించాలని సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. సింహాచలం డిమాండ్ చేశారు. మండలంలోని కించుమండ పంచాయతీ కేంద్రంలో ఆయన పర్యటించి ఉపాధి శ్రామికుల, గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కించుమండ గ్రామ ఉపాధి శ్రామికులకు రెండు నెలల ఉపాధి పనుల బకాయిపడ్డ బిల్లులు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనుల పైనే ఆధారపడి పనులు చేస్తున్న ఉపాధి శ్రామికులకు ఇప్పటివరకు బకాయి పడ్డ రెండు నెలల సంబంధించి ఉపాధి బిల్లులు అందించకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయి పడ్డ ఉపాధి బిల్లులు చెల్లించాలని అనేకమార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి ఉపాధి శ్రామికుల బకాయి పడ్డ రెండు నెలల ఉపాధి బిల్లులు తక్షణమే అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కించుమండ గ్రామంలో పూర్తిస్థాయిలో సిసి రోడ్లు లేక వర్షాకాలంలో వీధులంతా బురద మయంగా మారడం వల్ల గ్రామస్తులు అడిగేయలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తక్షణమే సిసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కేంద్రంలో మంచినీటి సౌకర్యం లేక గ్రామస్తులు పలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే అధికారులు స్పందించి కించుమండ గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేయకతప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యం అందించేందుకు నాటు పడవ లో ప్రయాణం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మండలంలోని దుంబ్రి గుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కంద్రం సబ్ సెంటర్ పరిధి మారుమూల ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు రాయిపాడు గ్రామంలో శనివారం స్థానిక వైద్యాధికారులు పి రాంబాబు, అంబిక ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని ప్రతి ఇంటింటికి సందర్శించి వివిధ వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు మారుమూల గ్రామం కావడంతో ఆ గ్రామానికి రహదారి సౌకర్యం లేక ఒడిస్సా మీదుగా వెళ్లి గెడ్డలో నాటు పడవలో సిబ్బంది గేడ్డ దాటి అక్కడి నుంచి కాలినడకన ఆ గ్రామంలో చేరుకొని గిరిజనులకు వైద్య సేవలు అందించారు.

సలుగు సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యం ప్రజా సమస్యలకు శాపం

ప్రజలు సచివాలయ అధికారుల కోసం పడి కాపులు

విశాలాంధ్ర -పాడేరు: సచివాలయ ఉద్యోగులు పూర్తిస్థాయిగా ఉండి ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో గత వైసిపి ప్రభుత్వం సచివాలయాలు పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. అయితే కొంతమంది సచివాలయ ఉద్యోగులు జిల్లా కేంద్రం నుండి వారి విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు దీంతో సచివాలయంలో పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సలగు సచివాలయ ఉద్యోగులు ఒకరు ఉంటే మరొకరు ఉండక రేషన్ కార్డ్ యాడింగ్, ఇన్కమ్ సర్టిఫికెట్స్ తదితర వాటి పనుల నిమిత్తం సచివాలయానికి వస్తే సచివాలయ ఉద్యోగులు అందుబాటులో లేక అవస్థలు పడుతున్నామని ప్రజలు బోరున విలపించుకుంటున్నారు. ఇటువంటి మారుమూల ప్రాంతంలో ఉన్నతస్థాయి అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్లనే చిన్న స్థాయి ఉద్యోగులు సక్రమంగా వారు విధులను నిర్వహించడం లేదని పలు ప్రజా సంఘ నాయకులతో పాటు ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సలుగు సచివాలయంలో ఉద్యోగులు పూర్తిస్థాయిగా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కారం చేసే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు ఆ విధంగా అధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం మరి.

ఆక్రమణలు తొలగించాల్సిందే

ఎజిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు, సిసిఎల్ఎ మార్గదర్శకాల ప్రకారం ఆక్రమణలు తొలగించాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. శనివారం తనను కలసిన పాత్రికేయులతో కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యంగా నదీ గర్భాలు, ప్రభుత్వ పోరంబోకు భూములు, నీటి వాగులు, రహదారి మార్జిన్లలో ఆక్రమించిన ఆక్రమణలను ఎనిమిది వారాలలోగా తొలగించాలని ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అటువంటి ఆక్రమణలు గుర్తించి నిబంధనల మేరకు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఒక వారం నోటీసు జారీ చేయడం జరిగిందని, దానికి స్పందించని వారికి మరో రెండు రోజులు గడువు విధిస్తూ తిరిగి నోటీసులు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. రెండు రోజుల గడువు తరువాత, రెవెన్యు, పంచాయతి రాజ్, పోలీస్ సహకారంతో తొలగింపుల ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే రహదారి వెడల్పుకు సంబంధించి మార్కింగ్ చేయడం జరిగినందున మార్కింగ్ ప్రకారం ఆయా యజమానులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకొని జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యం

రాష్ట్రం లో ఒక్క రోజు ముందే పెన్షన్లు పంపిణీ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం చిలకలగెడ్డ పంచాయతీ జీలుగుల పాడు గ్రామంలో మండల అధ్యక్షులు సుబ్బారావు అధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించి వృద్ధులకు వితంతులకు పెన్షన్ పంపిణీ చేశారు అనంతరం గ్రామస్థులు తో మాట్లాడి గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వృద్ధుల వికలాంగుల అభ్యున్నతి కోసం నాడు స్వర్గీయ ఎన్టీ రామారావు గారు ఆలోచన విధానమే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వృద్ధులకు 4000 పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని వికలాంగులకు 6000 ఒంటరి మహిళలకు 4000 రూపాయలు అలాగే చికిల్ సెల్ ఎనిమియా వారికి పది వేలు కఠినమైన వ్యాధి అంటే పెరాల్సిస్ వ్యాధి వారికి 15000వేల రూపాయలు వీడో 4000 రూపాయలు ఇస్తున్నామని నాడు నారా చంద్రబాబు నాయకత్వంలో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని అభయస్తం ద్వారా మహిళలకు 500 రూపా యలు ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసి పరిపాలన చేశారని భవిష్యత్తులో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అలాగే ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతున్నానని రాష్ట్రం లో ఒక్క రోజు ముందే పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వం ది అని ఈ సందర్భంగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల మరియు సచివాలయ సిబ్బంది మండల అధ్యక్షుడు సుబ్బారావు మాజీ మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన క్లస్టర్ ఇన్చార్జిలు జోగులు యూనిట్ ఇన్చార్జిలు లక్ష్మణరావు సుందరరావు సమర్ధి దొన్ను టీడీపీ నాయకులు అప్పలస్వామి దేముడు శ్యామ్ మాజీ ఎంపీటీసీ కొండమ్మ సమర్ధి దొన్ను చిరంజీవి వైస్ సర్పంచ్ కొండమ్మ వెంకటి గౌరీ దుంబెరి శ్యామ్ కృష్ణ దేముడు మాజీ వైస్ సర్పంచ్ చంటి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కొర్ర పంచాయితీ అధ్యక్షులు బొంజి బాబు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొర్ర పంచాయితీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొంజి బాబు అన్నారు. పంచాయతీ కేంద్రంలో శనివారం ఇంటింటికి పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పేదలకు పింఛన్లు అందజేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమానంగా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఆంధ్రప్రదేశ్లో లబ్ధిదారులకు పెద్ద ఎత్తున సామాజిక పింఛన్లు అందజేస్తున్న ఘనత కూటమిదే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వ నెరవేరుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళ పోలీస్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా కాలనీలో పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర -పార్వతీపురం: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.0 శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ నెల జూన్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే మే 31వ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ఉదయం జిల్లాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పార్వతీపురం పట్టణంలోని ఇందిరా కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీలో ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సదుద్దేశంతో పింఛన్లను పంపిణీ చేస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో 59.32 కోట్ల రూపాయలు పింఛన్లుగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ ఆకస్మికంగా తనిఖీ చేసిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర- గుమ్మలక్ష్మి పురం: పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై నేరుగా వారితో మాట్లాడి తెలుసుకున్నారు. హాస్పటల్ స్టాఫ్ రిజిస్టర్ మరియు మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో కావలసిన మందులను ముందుగానే ఇండెంట్ పెట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. వస్తున్నది వర్షాకాలం కావున జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, వైద్యులు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని, అలాగే రోగులకు రిఫరెన్సులు తగ్గించి ఇదే హాస్పిటల్ లో వీలైనంతవరకు చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే గారి వెంట నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, లుంబేసు మాజీ సర్పంచ్ తోయక జమ్మయ్య తదితరులు ఉన్నారు.

శిథిలావస్థలో "ములగ"బ్రిడ్జి

నాసిరకంగా రహదారి పనులు: సిపిఎం నాయకులు ఆరోపణ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలం లోని మూలగ- జోకి సేల గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన రహదారి పనులు నాణ్యత లోపంగా చేసి చేతులు దులుపుకున్నారని, ఎక్కడ చూసినా రహదారి గుంతల మయంగా మారిందని సిపిఎం పార్టీ నాయకులు పి . రాము ఆరోపించారు. రాష్ట్రంలో ఇటీవల నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వ హయాములో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ రోడ్డు నిర్మాణం మూలంగా ప్రజలకు ఎంతో ఉపయోగపడినప్పటికీ నిర్మాణ పనులు మాత్రం నాసికంగా చేశారని దీనితోనే ఎక్కడికక్కడ రోడ్డు గుంతలు మయంగా మారి ఇటీవల కురిసిన వర్షాలు మూలంగా రోడ్డు నిర్మాణానికి ఉపయోగించిన రాళ్లు తేలుతున్నాయని సిపిఎం నాయకులు అంటున్నారు. ప్రధానంగా ములగ గ్రామ శివారులో ఉన్న బడిదేవర గడ్డ, ఇరుకు బ్రిడ్జి కూలిపోయే దశలో ఉందని, రోడ్డు నిర్మాణాలు చేపట్టినప్పుడు బ్రిడ్జి నిర్మాణం ఎందుకు చేపట్లేదని రాము ప్రశ్నించారు. వర్షాలు ముమ్మరంగా కురిస్తే బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు పోయే అవకాశం ఉందని దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది తలెత్తే పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి మరామత్తులను తక్షణమే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు చేపట్టాలని సూచించారు.

డివిజన్లో 6.90 లక్షల కేజీల కాఫీ కొనుగోలు

చింతపల్లి జిసిసి డిఎంబి వెంకటేష్

విశాలాంధ్ర-కొయ్యూరు: చింతపల్లి డివిజన్ పరిదిలో రైతులు కాఫీ పండించే ప్రాంతాలలో ఈ ఏడాది ఇంతవరకు 6లక్షల 90వేల క్వింటాళ్ల కాఫీ నీ కొనుగోలు చేసినట్టు చింతపల్లి జిసిసి డివిజనల్. మేనేజర్ బి. వెంకటేష్ తెలిపారు. కొయ్యూరు మండలంలో శనివారం పర్యటించిన ఆయన స్థానిక బ్రాంచి కార్యాలయంలో మండల పరిధిలో ఉన్న రెగ్యులర్ సెల్స్ మెన్లు, డీలర్లతో డి ఎం వెంకటేష్, బ్రాంచి మేనేజర్ విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి ఎం మాట్లాడుతూ కొయ్యూరు మండల పరిదిలో 5300 కేజీల కాఫీ కొనుగోలు చేయగా పలు ప్రాంతాల్లో రైతులు పండించే కాఫీ పంట రావల్సి ఉందన్నారు. అనంతరం సెల్స్ మెన్ల సమావేశంలో డి ఎం మాట్లాడుతూ జిసిసి ఆధ్వర్యంలో నిర్వహించే డిపోలు ప్రతి నెల 1 నుంచి 15 వ తేదీ వరకు షాప్ లను విధిగా తెరచి ఉంచాలని ఆదేశించారు. మండల పరిధిలో 57 డిపోలు ఉన్నట్టు తెలిపారు. ముగ్గురు రెగ్యులర్ సెల్స్ మేన్లు, మిగిలిన వారు డీలర్లు, ఎస్ హెచ్ లు ఉన్నట్టు తెలిపారు. డిపోలు తెరిచే ఉంచాలని ఏ గ్రామం నుంచి పిర్యాదు వచ్చినా చర్యలు తీసుకుంటామన్నారు. సరుకులు ప్రతి రేషన్ కార్డు కు విధిగా సరఫరా చేయాలన్నారు. నెల వారీ సరుకులు సరఫరా లో ఏ ఒక్క రేషన్ కార్డు కు అందలేదనే స్థానికుల నుంచి పిర్యాదు వచ్చినా, సరుకులు పక్క దారి పట్టించినా శాఖపరమైన చర్యలు తీసుకోవటం తప్పదని ఈ సమావేశంలో డి ఎం వెంకటేష్ సెల్స్ మేన్ల కు, డీలర్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిసిసి అధికార్లు పాల్గొన్నారు.

మలేరియా, డెంగ్యూ కేసులు నివారణకు చర్యలు చేపట్టాలి

వైద్యాధికారులను ఆదేశించిన ఐటిడిఎ పిఓ

విశాలాంధ్ర -పార్వతీపురం/బెలగాం : పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో మలేరియా, డెంగ్యూ కేసులు లేకుండా నివారణకు చర్యలు చేపట్టాలని ప్రాజెక్ట్ అధికారి అశు తోష్ శ్రీవాస్తవ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం తన ఛాంబరులో వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ ఐటిడిఎ పరిధిలో మలేరియా మరియు డెంగ్యూ కేసులు ఉండరాదని, వాటి నివారణకు పూర్తి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు తెరిచిన వెంటనే విద్యార్థులందరికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, ఐఎంఆర్, ఎంఎంఆర్ మరణాల రేటుని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పిఓ తేల్చి చెప్పారు. ఈ విషయంలో వైద్యాధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె.వి.ఎస్ పద్మావతి, జిల్లా మలేరియా అధికారి వై. మణి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. వినోద్ కుమార్, ఎనిమిది మండలాలకు చెందిన వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

43 ఎస్సీ, ఎస్టీ కేసులకు రూ.48.42 లక్షలు నష్టపరిహారం చెల్లింపు

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసులు క్రింద 43 కేసులకు రూ. 48.42 లక్షలు నష్టపరిహారంగా చెల్లించేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 43 కేసులకు రూ. 48.42 లక్షలు నష్టపరిహారంగా చెల్లించగా, 40 కేసులకు రూ . 54.50 లక్షలు చెల్లింపు పెండింగ్లో ఉందని, ఆరు కేసులు విచారణ కొనసాగుతుందని వివరించారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే అన్ని వసతి గృహాలు, పాఠశాలలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మొట్ట మొదటి రోజు నుండే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి తగిన పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థల్లో చేరే విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రం జారీకి అన్ని ఏర్పాట్లు జరిగాయని చెప్పారు. కుటుంబంలో ఎవరైనా సభ్యులు గతంలో కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉంటే అటువంటి విద్యార్థులకు తక్షణ కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడం జరుగుతుందన్నారు. కుటుంబంలో కుల ధ్రువీకరణ పత్రం ఎవరికీ లేకుండా మొదటిసారి కుల ధ్రువీకరణ పత్రానికి దరఖాస్తు చేసుకుంటే అటువంటి వారికి 21 రోజుల్లో విచారణ పూర్తి చేసి ధృవీకరణ పత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. డిఎస్సీ, నీట్, జెఈఈ వంటి పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు తగిన శిక్షణ కార్యక్రమా లను ఏర్పాటు చేయుటకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి మాధవ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భూ సంబంధిత వ్యవహారాల్లో ఏర్పడిన వివాదాల కారణంగా ఎస్సీ ఎస్టీ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయన్నారు. వివిధ కులాల మధ్య వివాదాల్లో ఉన్నప్పటికీ ఆయా కేసుల్లో ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వ్యక్తులను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలుస్తోందని ఆయన చెప్పారు. ఇందుకు ప్రధాన కారణంగా ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం వలన సమస్యకు ముగింపు పలుకుటకు అవకాశం ఉంటుందన్నారు. పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో జిల్లా స్థాయి అధికారులను సభ్యులుగా నియమించాలని కోరారు. కులాన్ని అడ్డంగా పెట్టుకుని కేసులకు వాడుకోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలపై వివిధ రకాల భూములను ఇతరులు ఆక్రమించుకుంటున్నారని వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ సభ్యులందరూ కృషి చేసి ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. బాధితుల్లో నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, ఎఎస్పీ అంకిత సురాన, పాలకొండ డిఎస్పీ ఎం. రాంబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి గయాజుద్దీన్, జలవనురుల కార్యనిర్వాహక ఇంజనీర్ ఆర్. అప్పలనాయుడు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం. వినోద్ కుమార్, కమిటీ సభ్యులు నీట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వేణు గోపాల్, కౌలు చిరంజీవులు, సామల సింహాచలం, కయనా బలరాం, అడ్డురు గోవిందమ్మ, బచ్చల దయానంద, జలుమూరు మణికంత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాల తొలగింపు

విశాలాంధ్ర-చింతపల్లి :- ప్రభుత్వ స్థలాలలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను, ప్రభుత్వ నిబంధనల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు. రహదారులు, భవనములు శాఖకు చెందిన ప్రధాన రహదారికి (మెయిన్ రోడ్డు) ఇరువైపులా అక్రమంగా నిర్మించిన భవనాలను తొలగించేందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక రెవిన్యూ అధికారులు శనివారం తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ స్థలాలలో అనధికార నిర్మాణాలను గుర్తించి, వాటిని తొలగించేందుకు అవసరమైన మార్కింగ్ పనులను శుక్రవారం అధికారులు పూర్తి చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి, స్థానిక రెవిన్యూ అధికారులు రహదారులు, భవనముల శాఖ స్థలాల్లో నిర్మాణాలను పరిశీలించి, అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను గుర్తించారు. ఈ ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వాటిని తొలగించేందుకు మార్కింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగా ఉన్నతాధికారి ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు శనివారం అక్రమ నిర్మాణాలను జెసిబి సహాయంతో తొలగింపు చర్యలు చేపట్టారు.. ప్రధాన రహదారికి ఇరువైపుల రహదారులు భవనముల శాఖకు చెందిన ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు స్థానిక తహసిల్దార్ రామకృష్ణ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు గాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్గర్, స్థానిక ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా ల ఆదేశాల మేరకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు, ఎస్ ఐ వెంకటేశ్వర రావు ల ఆధ్వర్యంలో ఉదయం నుండి పటిష్ట భద్రతా ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ మొట్టడం కృష్ణమూర్తి, వీఆర్వో పండయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపిటిసి లు దాసరి దారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు, పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ నూర్ సాహెబ్, గ్రామ పెద్దలు పెదిరెడ్ల బేతాళుడు, వసుపులేటి వినాయకరావు, దురియ హేమంత్ కుమార్ సహా నిర్మాణాల తొలగింపు బాధితులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడి పనిచేస్తేనే గుర్తింపు

విశాలాంధ్ర- పార్వతీ పురం టౌన్: ప్రతి ఉద్యోగి సంస్థ యొక్క నిబంధనలకు లోబడి పనిచేస్తే గుర్తింపు తప్పనిసరిగా లభిస్తుందని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ ఈఎస్ కె దుర్గ అన్నారు.శనివారం స్థానిక డిపోలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆమె శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. ఈ డిపోలో పి.ఎల్ నాయుడు 1986లో కండక్టర్ గా విధుల్లో హాజరై 2013 సంవ త్సరంలో ఏడీసీగా ప్రమోషన్ తీసుకొని 39 ఏళ్లు ఆర్టీసీకి వారి ఉద్యోగ బాధ్యతలను అందించటం సంతోషకరమన్నారు.అలాగే ఆర్.యస్.రాజు 1988లో కండక్టర్ గా సంస్థలో జాయిన్ అయి 37 సంవత్సరాలు ఆర్టీసీకి వారి ఉద్యోగసేవలు అందించారని, వి.భాస్కరరావు 1997లో కండక్టర్ గా విధుల్లో చేరి 28 సంవత్సరాలు బాధ్యతా యుతంగా వారి సేవలు అందించారని, జీవీపీ.రావు ఆర్టీసీలో స్లీపర్ గా ఉద్యోగంలో చేరి శ్రామిక్, మెకానిక్ గా తన సేవలు అందించి 39 సంవత్సరాలు సర్వీస్ చేసి ఎల్హెచ్గా పదవీ విరమణ చేయటంచాలా ఆనందదాయకమన్నారు. ప్రతి ఉద్యోగికి వారి సత్ప్రవర్తనే గుర్తింపునిస్తుందని విషయంగుర్తుంచు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్, ఎంప్లాయిస్ యూనియన్, ఎన్ఎంయు తదితర యూనియన్ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ కార్యదర్శిగా అచ్యుత్

అత్యుత్ ను సన్మానించిన వైసిపి నాయకులు



విశాలాంధ్ర-కొయ్యూరు : వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ కార్యదర్శిగా నియమితులైన అచ్యుతను వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్లు రీముల గంగాధర్, నీలపు సూరిబాబు, కొయ్యూరు మండల సేవాదళ్ అధ్యక్షుడు పాటి చంద్రశేఖర్, శనివారం ఘనంగా దుస్సాలుతోసన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రీముల గంగాధర్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు వస్తుంది అనడానికి అచ్యుత్ను రాష్ట్ర జాయింట్ కార్యదర్శిగా నియమించడమే నని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయములో చింతపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్గా పనిచేసిన సేవలను గుర్తించి పార్టీలో వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం కోసం పనిచేసిన వ్యక్తికి ఈ విధంగా అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అల్లూరి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అచ్యుత మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంతో బాధ్యతాయుతమైన పదవి అప్పగించడంతో పార్టీ అభివృద్ధికి గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు ఉల్లి రామ్మూర్తి గాంధీ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

చలపతిరావు సేవలు ప్రశంసనీయం



విశాలాంధ్ర -పార్వతీపురం: ఏపీ ట్రాన్స్కో పర్యవేక్షక ఇంజనీర్ గా పనిచేసిన కోడా చలపతిరావు సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. శనివారం పదవి వివరణ చేస్తున్న చలపతిరావును జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి మాధవ్ రెడ్డి, పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్ర కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చలపతిరావు అంకితభావంతో విధులు నిర్వహించారని అన్నారు. శంబర పోలమాంబ, సాలూరు శ్యామలంబ జాతర సమయంలో విద్యుత్తు నిర్వహణలో ప్రశంసనీయమైన పాత్రను పోషించారని అన్నారు. చలపతిరావు వంటి విధి నిర్వహణ పట్ల అంకితభావం గల వ్యక్తుల స్ఫూర్తితో మిగిలిన సిబ్బంది పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. శాసనసభ్యులు బోనెల విజయ్చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం అనేక పవర్ ప్రాజెక్టులను యోచిస్తుందని వాటిలో భాగస్వామ్యం కావాలని మంచి సలహాలు సూచనలు అందించాలన్నారు. తక్కువ కాలంలోనే చక్కటి విద్యుత్ వ్యవస్థను జిల్లాలో నెలకొల్పారని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు లైన్ల ఏర్పాటు, సబ్ స్టేషన్ల ఏర్పాటులో చలపతిరావు కృషిని మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, ఎఎస్పీ అంకిత సురాన, పాలకొండ డిఎస్పీ ఎం. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైసిపి మండల కమిటీ సమావేశం



విశాలాంధ్ర-హుకుంపేట: ఈనెల ఒకటిన హుకుంపేట మండల కేంద్రంలో వైసిపి మండల కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఆ పార్టీ మండల అధ్యక్షుడు అనిల్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని సంత షెడ్ దగ్గర ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్నం రెండున్నర గంటలకు సమావేశం ప్రారంభమవు తుందని మండలంలో ని ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీ సీలు, వివిధ శాఖలో నామినేట్ పదవుల్లో ఉన్న వ్యక్తులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు అధిక పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అరకు శాసనసభ్యులు రేగ మత్స్యలింగం హాజరవుతున్న ట్లు ఆయన తెలపారు.

యోగాతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం

ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: యోగా ద్వారా ప్రజలు సంపూర్ణ ఆరోగ్యం తో ప్రశాంతంగా జీవించ గలరని పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర అన్నారు. యోగాంధ్ర మాస వేడుకల లో భాగంగా పార్వతీపురం లయన్స్ క్లబ్ లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం శనివారం జరిగింది. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది మన పూర్వీకులు అందించిన గొప్ప ఆస్తి అని ఇది శారీరక, మానసిక ఆరోగ్యానికి, ఒత్తిడిని తగ్గించడానికి, అనేక దీర్ఘకాలిక వ్యాధులను నివారించడానికి సహాయపడుతుం దన్నారు. యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలన్నారు. ఇప్పుడున్న కాలంలో ఎక్కువ పని ఒత్తిడివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని యోగా చేయడం వల్ల చాలా ప్రశాంతంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగ ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు, యోగాంధ్ర కార్యక్రమంలో నమోద చేసుకున్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఆర్బిఎస్ కె ప్రాజెక్టు అధికారి డా టి జగన్మోహన రావు శీర్షాసనం వేసి ఔరా అనిపించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. భాస్కరరావు, ఐ.ఎం.ఎ అధ్యక్షులు యాళ్ళ వివేక్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.నాగభూషణం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోగుల సంరక్షణ వార్డ్ షెడ్ ఐటీడీఏ పీవో ప్రారంభం

విశాలాంధ్ర -చింతూరు : మండలంలోని తులసీపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన రోగుల సంరక్షణ వార్డ్ షెడ్, ఐదు ఇన్పేషెంట్ పడకలు, 4స్టాండ్లను శనివారం చింతూరు ఐ టి డి పి ఓ అపూర్వ భరత్ ప్రారంభించారు. దీంతో గ్రామీణ ఆరోగ్య సంరక్షణలో ఒక ముఖ్యమైన ముందడుగు వేయబడింది. ఈ అత్యవసర ఆరోగ్య సదుపాయాన్ని సుకుమార్, శ్రీమతి రమ, హైదరాబాదులోని క్యూబ్ వైస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్. సంస్థ మ్యానేజింగ్ డైరెక్టర్లు, దాతృత్వంగా అందించారు. ఈ ప్రాజెక్టును హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న 'సమారిటన్స్ %-% ఫర్ ద నేషన్' అనే స్వచ్ఛంద సంస్థ సమన్వయం చేసి, విజయవంతంగా అమలు చేసింది. ఈ సంస్థ పలుచోట్ల ప్రజారోగ్య రంగానికి విలువైన సేవలందిస్తోంది.ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం సుమారు రూ. 3 లక్షలుగా అంచనా వేయబడింది. ఇందులో వార్డ్ షెడ్ నిర్మాణం, ఐదు ఇన్పేషెంట్ పడకలు, 4 స్టాండ్ల కొనుగోలు వంటి ముఖ్యమైన సదుపాయాలు ఉన్నాయి, ఇవి అత్యవసర చికిత్సల నిమిత్తం చాలా అవసరం. ఈ సందర్భంగా వైద్యాధికారులు డా. ఉదయ్ కుమార్ రెడ్డి , డా. నిఖిల్ , అలాగే తులసీపాక పీహెచ్సీ సిబ్బంది, దాతలకు ఎన్జీవో బృందానికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రకమైన మద్దతు గ్రామీణ ఆరోగ్య సేవల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తులసీపాక పీహెచ్సీ ఇన్పేషెంట్ సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగు పరచడం , ముఖ్యంగా గిరిజన ప్రజలకు తక్షణ వైద్య సేవలు, సౌకర్యవంతమైన చికిత్స అందించడంలో సహాయపడనుందని డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మోతుగూడెం: బొడ్డగండి గ్రామ పంచాయతీ డొంకరాయి గ్రామానికి చెందిన పాంగి రమేష్ అనే వ్యక్తి శుక్రవారంవ రాత్రి తన కుటుంబంతో ఇంట్లో చాప, బొంత వేసుకొని కింద పడుకొని నిద్రిస్తుండగా విషపూరితమైన నల్లని తెల్లని మచ్చలు ఉన్న పాము పాంగి రమేష్ కుడి వీపు వెనక భాగాన కాటు వేయడంతో మొదట డొంకరాయి గ్రామంలో ఉన్న జెన్కో ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి రమేష్ ను తరలించగా శనివారం ఉదయం వైద్యం పొందుచూ రమేష్ మృతి చెందారు. భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు పై డొంకరాయి ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా జే టి ఓ ఉద్యోగ విరమణ వీడ్కోలు

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ లో గిరిజన సంక్షేమ ఇంజ నీరింగ్ శాఖలో 42 సంవత్సరాల పాటు వివిధ క్యాడర్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నో అభివృద్ధి పనులను అసిస్టెంట్ ఇంజనీర్ గా తన పరిధిలో అంతకరణ శుద్ధితో విధులు నిర్వహించారని సహోద్యోగులు వక్తలు శనివారం పదవి విరమణ చేసిన జే టిఓ బివి ఎస్. సత్యనారాయణ సేవలను కొనియాడారు. జే టి ఓ సత్యనారాయణ దంపతులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమాదేవి ఆధ్వర్యంలో వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా దంపతులను పూలమాలలతో దుస్సాలువాతో ఇంజనీరింగ్ సిబ్బంది సత్కరించారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి,ఏపీవో చినబాబు, వీడ్కోలు సభలో పాల్గొని సత్యనారాయణ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఇ లు సింహాచలం, కృష్ణ కుమార్ ఏఈఈ లు నాగభూషన్, సింధుజ, పార్వతీ పురం ఏఈ, పొట్ట. రమేష్, జి.మోహనగోపాల్, రామారావు,రమేష్, కాంట్రాక్టర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర విప్ చేతులు మీదుగా రేషన్ పంపిణీ

విశాలాంధ్ర-కురుపాం: నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాప్ ల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమం కురుపాం నియోజకవర్గంలో లాంచనంగా రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి చేతులు మీదుగా చేయనున్నట్లు తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ కె.వి.కొండయ్య తెలిపారు. ఆదివారం జూన్1 ఉదయం 9:30 గంటలకు కురుపాం లో నిర్వహించే రేషన్ పంపిణీ కార్యక్రమంలో కురుపాం మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

పాచిపెంటలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్



విశాలాంధ్ర -పాచిపెంట: పాచిపెంట మండలంలో గల మాతుమూరు విశ్వనాథపురం పనుకోవలస గ్రామాలలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన్ కేంద్రం, రస్తాకుంటుబాయి వారి ఆధ్వర్యం లో వికసిత్ కృషి సంకల్ప అభయాన్ కార్యక్రమం శనివారం న పాచిపెంట మండలం లో ని మాతుమురు, విశ్వనాథ పురం, పనుకువలస మూడు గ్రామాలు లో చేపట్టారు. డా. శ్రీనివాస్ రాజు (ఉద్యాన విభాగం), ఐసిఏ ఆర్ శాస్త్రవేత్త డా.వి.వెంకటేశ్వర్లు, డా.కే. తేజేశ్వర రావు (ఏరువాక కేంద్రం, విజయనగరం), శ్రీ.మధుసూదన రావు (ఏడిఏ సాలూరు) ప్రత్యూష (హెచ్ ఓ), ఎం. సూర్య నారాయణ , ఏఎంసి చైర్మన్ ఒక బృందం గా ఏర్పడి మాతుమూరు గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం అందించే పథకాలు గురించి,భూసార పరీక్షలు వాటి ఉపయోగాలు, వరి, మొక్కజొన్న లో యాజమాన్య పద్ధతులు, యాంత్రీకరణ, సమీకృత వ్యవసాయం పంటల మార్పిడి గురించి వివరించారు. డా. అనంత విహారి, డా పూర్ణ బిందు (ఐ సి ఏ ఆర్ శాస్త్రవేత్త), , ఒక బృందం గా ఏర్పడి విశ్వనాథ పురం , గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం అందించే పథకాలు గురించి, ప్రకృతి వ్యవసాయం, వరి లో అధిక దిగుబడి కి మేలైన యాజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్యం భూసార పరీక్షలు వాటి ఉపయోగాలు గురించి వివరించారు. డా.జి.అమృత వీణ (కె.వి.కె) శ్రీ.కే.విశ్వనాథ్ రెడ్డి (ఐ సి ఏ ఆర్ శాస్త్రవేత్త), వ్యవసాయ విభాగం నుండి కె.తిరుపతి రావు (వ్యవసాయాధికారి), శైలజ (వ్యవసాయ విస్తరణా అధికారి)ఒక బృందం గా ఏర్పడిపనుకు వలస గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం అందించే పథకాలు గురించి, వరి లో ఎరువుల యాజమాన్యం, చిరు ధాన్యాలు లో కొత్త రకాలు గురించి, భూసార పరీక్షలు గురించి వివరించారు. రైతులకు భూ ఆరోగ్య కార్డులు నవధాన్య విత్తనాలు పంచారు ఈ సందర్భంగా రైతులు వివిధ పంటలలో ఆశించే చీడపీడలు డ్రోన్ పరిజ్ఞానం గురించి ప్రశ్నలు సంధించారు.

విశాలాంధ్ర

అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం

ఆదివారం 1, జూన్ 2025

జీప్ యాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-జి.మాడుగుల: గిరిజన ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలంటు కోరుతూ ఈ నెల 31 నుంచి జూన్ నెల 4 వరకు జరుగు జీప్ యాత్రను చేపడుతున్నట్లు ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ సాధన సమితీ జిల్లా నేతలు సాగిన ధర్మనదాల్ ఎం.నారాయణరాజు రామకృష్ణ కోరారు. ఈ మేరకు శనివారం వారు జీప్ యాత్ర పోస్టర్లను విడుదల చేశారు. ఈ యాత్ర శ్రీకాకుళం సీతంపేట ఐటీడీఏలో ప్రారంభమై రంపచోడవరం చింతూరు వరకు ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక డీఎస్సీ సాధన సమితీ నాయకులు పాంగి మత్యరాజు, ఎంపీటీసీ సభ్యుడు గబ్బాడి సన్యాసిదొర, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పలాసి సంకయ్య, చిరంజీవినాయుడు, వి.సూర్యప్రకాశ్ సింహాచలం పాల్గొన్నారు.

కనీస రహదారిలేని అత్యంత మారుమూల గిరి గ్రామాల్లో వైద్య శిబిరాలు

– కొండ కోనల్లో చేతి కర్ర సాయంతో ప్రయాణించిన వైద్యురాలు సౌమ్య, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు

– అతి కష్టం మీద ఐదు కిలోమీటర్లు నడిచి వెళ్ళి వైద్య శిబిరాలు నిర్వహించిన వైద్యురాలు డాక్టర్ సౌమ్య

విశాలాంధ్ర-చింతపల్లి/జీకే వీధి : రహదారికి దూరంగా, కనీస కాలినడక సౌకర్యం లేని అటవీ (కొండ) ప్రాంతాల్లో విసిరి పారేసినట్టుగా ఉండే గిరి గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య పరిస్థితులపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సారించారు.
ఈ మేరకు జిల్లాలోని అన్ని మారుమూల ప్రాంతాలలో ఉండే గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ముందస్తు ప్రణాళికలు రూపొందించారు. ఈ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ కు చెందిన వైద్యాధికారులు సిబ్బంది, కనీస రహదారి సౌకర్యం లేని మారుమూల గిరి గ్రామాలకు కాలినడకన వెళ్లి వైద్య శిబిరాలు నిర్వహించి, గిరి గ్రామాలలో నివసించే గిరిజనులకు వైద్య సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మన్య ప్రాంతంలోని అత్యంత మారుమూల కనీస మౌలిక సదుపాయాలు, రహదారి సౌకర్యం లేని గిరి గ్రామాలను గుర్తించడమే కాకుండా ప్రజల ఆరోగ్య పరిస్థితులపై వైద్య శిబిరాలు నిర్వహించి, ఆ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించాలని ఆదేశించడంతో పాటు ప్రణాళికలు రూపొందించారు. దీంతో మన్య ప్రాంతంలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అడవి బాట పట్టారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మన్య ప్రాంతంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని మారుమూల ప్రాంతాలలో ఇప్పటికే కొన్ని గ్రామాలను సందర్శించడమే కాకుండా వైద్య శిబిరాలు కూడా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చింతపల్లి ఏజెన్సీ లోని రాఘవేంద్ర నగర్ (ఆర్ వీ నగర్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో చేటరాయి (చాట్రాయి) గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ చేటరాయి గ్రామం నకు సరైన రహదారి సౌకర్యం లేదు. దీంతో ఆ గ్రామానికి చేరుకోవాలంటే అడవి మార్గం ద్వారా సుమారు ఐదు కిలోమీటర్ల కాలినడకన వెళ్లాల్సి ఉంది.

ఈ మేరకు ఆర్ వీ నగర్ పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య సిబ్బంది తో కలసి, ఆమె చేతి కర్ర సాయంతో రాళ్ల మధ్య నడుచుకుంటూ, కొండ ప్రాంతంలో ఉన్న ఆ గ్రామానికి అతి కష్టం మీద చేరుకున్నారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, అనారోగ్యంతో బాధపడుతున్న సుమారు 28 మంది రోగులను పరీక్షించి, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడం వలన కాచివడ పోసిన నీటినే త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే, ఇంటి పరిసరాలలో ఎక్కడ నీరు నిల్వ లేకుండా చూసు కోవాలని గ్రామస్తులకు సూచించారు. ఎవరికైనా అనారోగ్య పరిస్థితులు తలెత్తితే వెంటనే ఆశా కార్యకర్తల దృష్టికి తీసుకువచ్చి సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు చేరుకొని మెరుగైన వైద్య సేవలు పొందాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న సుమారు 30ఎల్.టి.ఆర్ కేసులు పరిష్కరించాలి

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎజెఎసి) పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ కొండగొర్రి ధర్మారావు, గౌరవాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు బృందం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ను, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలసి జిల్లాలో పెండింగ్ లో ఉన్న సుమారు 30ఎల్.టి.ఆర్ కేసులు నేటికీ పరిష్కారం లేదని, గుమ్మలక్ష్మీపురంలో గుణుపూరు జంక్షన్ వద్ద అక్రమంగా ఎల్.టి.ఆర్ యాక్ట్ కి విరుద్ధంగా నిర్మించిన భవనం పైన పలు దఫాలుగా అధికారులకి పిర్యాదు చేసి తహశీల్దార్ తో హెచ్చరిక బోర్డు పెట్టినప్పటికీ అక్రమణదారులపై ఏవిధమైన చట్టపరమైన చర్యలు తీసుకోలేదని తెలిపి వినతులు అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు 1/70యాక్ట్ అమలుపర్చటంలో స్వయంగా ముఖ్యమంత్రి ఆదివాసులకు అభయం ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో ఎల్.టి.ఆర్ యాక్ట్ కి విరుద్ధంగా జరుగుతుండటం ఛోచనీయమన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో "ఆదివాసీ భవనం" నిర్మించుటకు పార్వతీపురం పట్టణంలో 6 సెంట్లు భూమి ఎజెఎసి గత సంవత్సరం నుండి ప్రాథేయపడుతున్నా ఇంతవరకు అధికారులు స్థలం చూపించలేదని, జిల్లాలో మా ఎజెఎసి దృష్టికి రిపోర్ట్ అయిన సుమారు 250 నకిలీ గిరిజన క్యాస్ట్ సర్టిఫికెట్స్ లను తక్షణమే పార్వతీపురం, సీతంపేట ఐటిడిఏ పిఓలు విచారణ చేపట్టి వారిమీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కురుపాం మండలం పి. లేవిడిలో పైడికులం పైన నకిలీ ఎస్టీ సర్టిఫికెట్ లపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు డబ్ల్యూ.పి నెం.8548/2021 ఓహెచ్ 02.09.2022తేదిన సంబంధిత అధికారులకు డిఎల్ఎస్సీ ద్వారా విచారణ జరిపి రద్దు చేయమని ఆదేశించినప్పటికి పార్వతీపురం ఐటిడిఏ పిఓ గత సంవత్సరం నాడు విచారణ నివేదిక జిల్లా కలెక్టర్ కు తగు చర్య నిమిత్తం పంపగా నేటికీ ఈ నకిలీ గిరిజన సర్టిఫికెట్లపై ఎటువంటి ఆదేశాలు జారీచేయకపోవడం ఆదివాసీలకు అన్యాయం జరిగినట్లుగా భావిస్తున్నామన్నారు. ప్రస్తుత కుటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ మెగా డిఎస్సీ 2025లో ప్రకటించిన మా ఆదివాసీ ఉద్యోగాలు మినహాయించి ప్రత్యేక డిఎస్సీ నిర్వహించాలని, ప్రత్యేక చట్టం ద్వారా ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిచో మా ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎజెఎసి నాయకులు పూలక వాసుదేవరావు, ఆరిక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ శాఖకు బదిలీల నిబంధనలు వర్తించవా ?

–ఒకేచోట కొంతమంది 10, 15 ఏళ్లు గడుస్తున్న బదిలీ కానీ అధికారులు

విశాలాంధ్ర-హుకుంపేట: -ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న శాఖ ఉద్యోగు లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు బదిలీలు అవుతు న్నప్పటికీ అల్లూరి జిల్లా హౌసింగ్ శాఖలో మాత్రం ఆ నిబంధన వర్తించడం లేదా అనే ఆ శాఖ సిబ్బందికి సందేహాలు వ్యక్తమ వుతున్నాయి.. అల్లూరి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులకు స్థానా చలనం కలగడం లేదు. పది పదిహేనేళ్లు గడుస్తున్న బదిలీలు కాకుండా ఆ శాఖ జిల్లా ఉన్నతా ధికారుల అండదండలతో ఒకే చోట పాతుకుపోయి విధులు నిర్వర్తి స్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులకు కనీసం ఐదేళ్లు నుంచి ఎనిమిదేళ్లు వరకు ఒకచోట విధులు చేపడితే ఆ తర్వాత తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంటుంది. ఒకవేళ వారు బదిలీ కావడానికి దరఖాస్తు పెట్టు కోకపోయినా నేరుగా ఉన్నతాధికా రులు వారిని బదిలీ చేయాల్సిన అవకాశం ఉంది. కానీ ఎక్కడి జిల్లాలోని గృహ నిర్మాణ శాఖలో పది పదిహేనేళ్లు గడుస్తున్న బదిలీ కాకుండా ఒకేచోట విధులు గమ నార్హం. జిల్లా ఉన్నత స్థాయి అధి కారుల అండదండలు ఉంటే మనకు నచ్చిన మండలంలో డివిజన్ లో ఎన్నేళ్లు గడిచిన ఒకే చోట పని చేసుకోవచ్చున్నట్లుగా గృహ నిర్మాణ శాఖ పరిస్థితి ఉంది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ కొన్ని మండలా ల్లో డిఈఈ లు, ఏఇఇలు ఒకే చోట విధులు నిర్వహి స్తున్నారు. మిగిలిన సిబ్బందికి బదిలీలు జరుగుతున్న సమయంలో వేరే చోట బదిలీలు చేస్తున్నారు. కానీ కొంతమందికి మాత్రం బదిలీలు చేయకుండా ఒకేచోట ఉంచుతున్నట్లు హౌసింగ్ శాఖ సిబ్బందిలో గుసగుసలు వినిపిస్తు న్నాయి. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు చెప్పే విధంగా నడుచుకుంటూ వారికి ఊడిగం చేసే డిఈఈలు, ఏఈఈలను బదిలీలు చేయకుండా ఒకే చోట పెంచుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ శాఖల్లో బదిలీలు ప్రక్రియ జరుగుతుండడంతో ఈసారైనా ఒకే చోట పది పదిహేనేళ్లు ఉంటూ పాతుకుపోయిన హౌసింగ్ అధికారులకు స్థాన చలనం కల్పిస్తారా! లేక ఈసారి కూడా వారికి వంత పాడుతూ అదే స్థానంలో కొనసాగిస్తారా! అనే చర్చ జరుగుతుంది. ఏళ్ల తరబడి ఒకే చోట విధులు నిర్వహించడం వల్ల శాఖ అధికారులు స్థానికులతో పరిచయాలు దగ్గర చేసుకుని వారికి నచ్చిన విధంగా విధులు చేసుకొనే అవకాశం ఉంది. వారు ఎటువంటి అక్రమాలకు పాల్పడిన స్థానిక నాయకులతో కుమ్మక్కై సర్దుబాటు చేసే అవకాశం ఉంటుంది. దీంతో పాటు అక్రమాలకు కూడా పాల్పడే అవకాశం కూడా ఉండే అవకాశం ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, హౌసింగ్ చైర్మన్ జోక్యం చేసుకుని హౌసింగ్ శాఖ లో బదిలీలు చేపట్టాలని ఆ శాఖ సిబ్బంది కోరుతున్నారు.

ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి

విశాలాంధ్ర జిమాడుగుల: ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని. మెగా డీఎస్సీ నుండి ఆదివాసి ప్రాంత టీచర్ పోస్టులు మినహించాలని. 5షెడ్యూల్ ప్రాంతంలో 100% ఉద్యోగ నియామక చట్టం చేయాలని. ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మే 31 నుండి జూన్ 4 వరకు జరుగు రాష్ట్ర జీప్ జాతను జయప్రదం చేయాలని. ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్ పాడేరు జోన్ కమిటీ కన్వీనర్ మత్స్యరాస నారాయణరాజు మండల కన్వీనర్ లకే రామకృష్ణ మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన జీతంపేట ఐటిడీకి ప్రారంభమై సాలూరు మీదుగా అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి రంపచోడవరం చింతూరు ఐటిడిఏ 4 తేదీన కెఆర్ పురం ఐటిఐ లో ముగిస్తుంది. జూన్ 2 తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా చేరుకుంటుంది జి.మాడుగుల మండల కేంద్రంలో మధ్యాహ్నం ఒంటిగంటకు మండల కేంద్రంలో సమావేశం ఉంటుంది ఈ సమావేశానికి అన్ని ప్రజాసంఘాలు యువత మేధావులు డి ఈ డి బిఈడి అభ్యర్థులు విద్యార్థులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరడమైనది . ఈ కార్యక్రమంలో స్పెషల్ డిఎస్సీ సాధనకు కన్వీనర్ పాంగి మత్యరాజు లూవాసింగి ఎంపీటీసీ గబ్బడి సన్యాసి దొర ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పలాస సంకయ్య వి. సూర్య ప్రకాష్ నాయుడు పెసా ఉపాధ్యక్షులు గౌరవ, చిరంజీవి నాయుడు రోబ్బ సింహాచలం పాల్గొన్నారు.

43 మంది గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు బదిలీలు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-సీతంపేట: ఐటీడీఏ పరిధిలో గల గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు శనివారం ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 43 మంది ఉపాధ్యాయులకు బదిలీలు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బదిలీలైన ఉపాధ్యాయులకు ఆర్డర్ కాపీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నబాబు, డిడి అన్నదొరై, పి నారాయుడు, కోటి బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-సీలేరు : పాడేరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశానుసారం పాడేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు చిటికెల రాము ఆధ్వర్యంలో సీలేరు మేజర్ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోర్రా కృష్ణ, ఓదూరు గోవిందు, కొప్పోజి కాశి, మారిబాబు, గోరంట పిలోన్, కీల్లో కార్తీక్, సచివాలయ సిబ్బంది రింకు,రేవతి,కుమారి,విజయ కుమారి, ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు

ఏజెన్సీలో జీపు జాత ప్రారంభం

విశాలాంధ్ర-సీతంపేట: ఏజెన్సీలో మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీలో టీచర్ పోస్టులు మినహాయింపు ఇచ్చి గిరిజన నిరుద్యోగులతో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ శనివారం సీతంపేట ఐటిడిఏ వద్ద జీపు జాతను ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో. సురేంద్ర,బిడ్డిక. అప్పారావు ప్రారంభించారు. ఏజెన్సీలో 100% ఉద్యోగాలు గిరిజనులతో భర్తీ చేయాలని, ఐటీడీఏ లో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను గుర్తించి ప్రత్యేక ప్రకటన ద్వారా గిరిజన నిరుద్యోగులతో భర్తీ చేయాలన్నారు. ఈ జీపు జాత గిరిజన ప్రాంతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పించి, ప్రభుత్వం స్పందించే వరకు తమ పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె రామస్వామి, ఎల్ రాంబాబు, ఎం తిరుపతిరావు, సాంబయ్య, కె. సురేందర్, లక్ష్మణరావు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో కేంద్ర బృందం సుడిగాలి పర్యటన

ప్రభుత్వ పథకాలు, గ్రామ తీర్మానాలపై ఆరాలి

విశాలాంధ్ర-అరకులోయ: భారత ప్రభుత్వ పంచాయతి రాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్ అధ్యక్షతన గల ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం శనివారం జిల్లాలోని పాడేరు, అరకులోయ మండలాలలో పర్యటించి ప్రభుత్వ పథకాల అమలు తీరు, గ్రామ సభల నిర్వహణ, గ్రామ తీర్మానాలు, గ్రామాలలో అందుతున్న మౌలిక సదుపాయాల గూర్చి ఆరా తీసి సంతృప్తి వ్యక్త పరిచారు. ముందుగా పాడేరు మండలం మినుములూరు సందర్శించిన బృందం అక్కడ కాఫీ, మిరియాల రైతులతో మమేకమై వారి జీవన విధానం, కాఫీ మిరియాల పంటలతో కలుగు లాభనష్టాలు, మద్దతు ధరల గూర్చి ఆరా తీసారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన అంశాలను గ్రామ తీర్మానాల ద్వారా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అనంతరం మినుములురులో ఏర్పాటు చేసిన స్త్రీ శిశు శంక్షేమ శాఖ శిభిరంలో బాలింతలకు సీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన చేసారు. అదేవిధంగా గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తూ నగదు రూపంలో పంపిణీ చేయడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. జేసి డా. ఎంజే అభిషేక్ గౌడ స్పందిస్తూ జిల్లాలో బ్యాంక్ శాఖలు తక్కువగా ఉండటం, లబ్ధిదారులు ఎత్తైన దూర ప్రాంతాలలో ఉండటం వల్ల వారికి ఇబ్బందులు కలగకుండా నగదు రూపంలో పంపిణీ చేయడం జరుగుతోందని, అయినప్పటికీ ఐవిఆర్ఎస్ విధానంలో పింఛన్లు సక్రమంగా అన్దుతున్నదీ లేనిదీ, ఎవరైనా డబ్బులు అడుగుతున్నదీ లేనిదీ తెలుసుకుంటున్నామని, అవినీతికి తావు ఎకుండా పారదర్శకంగా పంపిణీ జరుగు తోందని వివరించారు.
ముందుగా గ్రామానికి చేరుకున్న బృందానికి పేసా కమిటీ సభ్యులు, గ్రామా ప్రజలు ఘనంగా స్వాగతించారు. సంప్రాదాయ పద్ధతిలో ఆకులతో చేసిన కిరీటాలను బృంద సభ్యులకు ధరింపజేసి నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం అరకులోయ మండలం సుంకర మెట్ట గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామ ప్రజలతో మమేకమయ్యారు. ఈ పర్యటనలో జాయింట్ సెక్రటరీతో పాటు కేంద్ర పంచాయతి రాజ్ శాఖ సంచాలకులు రామ్ ప్రతాప్, డిప్యూటీ సెక్రటరీ సునీల్ మీనా, అండర్ సెక్రటరీ తారా చంద్ర, ఇతర సభ్యులు, జేసి డా. ఎం జే అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఎఎస్పి ధీరజ్, డిపిఓ లవ రాజు, డివిజినల్ పిఒ పిఎస్ కుమార్, సిడిపిఓ ఝాన్సి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల తొలగింపులో సమన్యాయం పాటించండి



విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వ స్థలాలలో అక్రమ కట్టడాల తొలగింపులో అందరికీ సమన్యాయం చేయాలని పీసా కమిటీ మండల అధ్యక్షుడు దూరి రామకృష్ణ అన్నారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో మండల స్థాయి పీసా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రంలో రహదారులు భవనముల శాఖ తో పాటు, ఇతర ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలను సక్రమముగా తొలగించాలని, అదే క్రమంలో ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. 17 పంచాయతీల కార్యదర్శులు గ్రామసభలలో విధిగా పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు ఉండేలా చూడాలని మండల అధికారులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొర్ర పేతురు గబులంగి నాగేశ్వరరావు, ఎస్ రామారావు, మొట్టడం వెంకటరమణ, మామిడి రామారావు, పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సిఐ కి ఎస్పీ ప్రశంసలు...

విశాలాంధ్ర-పాలకొండ: పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం చంద్రమౌళి కి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి శనివారం ప్రశంసిస్తూ ప్రశంసపత్రాన్ని అందజేశారు ఇటీవల సిఐ చంద్రమౌళి సైబర్ క్రైమ్ లో అతి చాకచక్యంగా వ్యవహరించి దోషులను పట్టుకోవడంలో తనదైన శైలిలో వ్యవహరించారు అందుకుగాను ఎస్పీ ప్రశంసా పత్రాన్ని అందజేస్తూ అభినందించారు ఆయనతోపాటు డిఎస్పి ఎం రాంబాబు కూడా ఉన్నారు.

సీలేరు రేషన్ దుకాణము వద్ద తాత్కాలిక షెడ్డు నిర్మించాలి

విశాలాంధ్ర-సీలేరు: జూన్ 1 నుండి కూటమి ప్రభుత్వం రేషన్ దుకాణం వద్దనే రేషన్ ఇస్తున్న నేపధ్యంలో సీలేరు రేషన్ దుకాణము వద్ద వినియోగదారులు రేషన్ కోసం వేచి ఉండే పరిస్థితి వుంటుందని వినియోగదారులు అన్నారు. రానున్నది వర్షా కాలం రేషన్ దుకాణము వద్ద క్యూ లైన్ లో వేచి ఉండే ప్రజలు వర్షాలకు ఎండలకు ఇబ్బందులు పడతారని అలా ఇబ్బందులు పడకుండా సీలేరు గ్రామ పెద్దలు సీలేరు కూటమి నాయకులు కార్యకర్తలు చొరవ తీసుకొని రేషన్ దుకాణము వద్ద తాత్కాలిక షెడ్డు నిర్మించాలని వినియోగదారులు కోరుతున్నారు.

రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ



విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో గల నిత్యవసర సరుకుల పంపిణీ పాత పద్ధతి ద్వారా గ్రామాల్లో గల రేషన్ డిపో డీలర్లు తెల్ల కార్డులు గల లబ్దిదారులకు యధావిధిగా పంపిణీ చేస్తారని డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ విలేకరులకు తెలిపారు. మండల కేంద్రమైన పాచిపెంట తహసీల్దార్ కార్యాలయంలో డీలర్లు విఆర్ఓ లతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో గల గ్రామాల్లో పాత పద్ధతి ద్వారా డిపో రేషన్ డిపోల నిర్వహణ జూన్ ఒకటో తేదీ నుంచి ప్రారంభించడం జరుగుతుంది తెలిపారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తెల్ల కార్డు గల వినియోగదారులు రేషన్ డిపోల్లోకి నేరుగా వెళ్లి తీసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ డిపోల ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ తెరవబడనని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తెల్ల కార్డు గల వినాయకదారులందరూ వినియోగించుకోవాలని కోరారు. వినియోగదారులకి ఏ విధమైన ఇబ్బంది కలగకుండా సంబంధిత డిపో డీలర్లు అందుబాటులో ఉంటూ రేషన్ పంపిణీ చేయాలని, ఏ విధమైన అక్రమాలకు అవినీతికి పాల్పడితే డిపో డీలర్లపై చర్యలు తప్పవని ఆయనకు హెచ్చరించారు. అదేవిధంగా వినియోగదారుల రేషన్ పంపిణీ విషయంలో సంబంధిత విఆర్వోలు డిపోలను పర్యవేక్షించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. డిపోల వద్ద స్టాక్ బోర్డులు వేలాడదీయాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణ డీలర్లు వీఆర్వోలు పాల్గొన్నారు.

79 కేజీల గంజాయి తో వ్యక్తి అరెస్టు



విశాలాంధ్ర-కొయ్యూరు: మండల శివారు లో కారులో గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఒక వ్యక్తినీ అరెస్టు చేసి అతని నుంచి 79.47 కేజీల గంజాయని స్వాధీనం చేసుకున్నట్లుకొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు కొయ్యూరు మండలంలోని మునకలపాడు శివారు నుంచి శుక్రవారం సాయింత్రం వేళలో గంజాయి అక్రమంగా తరలిస్తారనీ సమాచారం ఉందని ఎస్ ఐ తెలిపారు. దీంతో ఆయా ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా అన్నమయ్య జిల్లా, పెద్దపాలెం గ్రామానికి చెందిన చినమేకల శ్రీనివాసులు ఒరిస్సా నుండీ కారులో బెంగుళూరు కు గంజాయి తరలిస్తూ పట్టుబడినట్టు ఎస్ ఐ తెలిపారు. దీంతో ముద్దయి నీ అరెస్టు చేసి కారు, గంజాయి నీ స్వాధీన పరచుకున్నట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 3,97,350 రూపాయిలు ఉంటుందన్నారు. అతని పై కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

బ్రహ్మాండంగా విరగబూసిన బ్రహ్మ కమలం

విశాలాంధ్ర-చింతపల్లి : మండల కేంద్రంలోని కొమ్మర్తి రాంబాబు స్వగృహం వద్ద బ్రహ్మ కమలం విరగబూసింది. ఎంతవరకు ఎక్కడైనా ఒకటి, రెండు పూలతో బ్రహ్మ కమలం పుష్పాలు దర్శనం ఇచ్చేవి. అటువంటిది శుక్ర, శనివారాలలో కోమర్తి రాంబాబు స్వగృహం వద్ద ఏకంగా 30 నుంచి 40 బ్రహ్మ కమలాలు విరగబూయడం చూపరులను ఆకట్టుకుంటుంది. ఈ బ్రహ్మ కమలం పుష్పాలను తిలకించేందుకు కోరాబు శాంతి ప్రసాద్ తిలకించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వెన్నుపోటు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ పిలుపు...



విశాలాంధ్ర-పాలకొండ: జూన్ 4వ తేదీ వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పిలుపునిచ్చారు,శనివారం ఎమ్మెల్సీ స్వగృహంలో వెన్నుపోటు దినం సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు జూన్ 4వ తేదీ నాడు వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం వీరఘట్టం రోడ్ లో గల దివంగత నేత వైయస్సార్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి అనంతరముఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లడం జరుగుతుందని ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు పరిపాలన మోసపూరితమైనటువంటి పరిపాలన కొనసాగుతుందని సూపర్ సిక్స్ కాస్త తుస్సు అయిందని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను పూర్తిగా మోసం చేశాడని వీటన్నింటిపైన ఎండగట్టే విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైకాపా మండల మరియు పట్టణ అధ్యక్షులు కనపాక సూర్య ప్రకాష్ వెలమల మన్మధరావు సీనియర్ నాయకులు బంకి లక్షణామూర్తి దమలపాటి వెంకటరమణ లిల్లీ పుష్ప నాదం కడగల వెంకటరమణ తిర్లింగి ఉపేంద్ర కుమార్ రణస్థలం రాంబాబు నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలి



విశాలాంధ్ర-చింతపల్లి : న్యాయస్థానాల ఉత్తర్వులు మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చింతపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ స్థలాలలోని అక్రమ దుకాణ సముదాయాలను స్వచ్ఛందంగా తొలగించాలని సర్పంచ్ దురియా పుష్పలత, జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, జల్లి సుధాకర్, వర్తక సంఘం నాయకులు బేతాళుడు, నాగేశ్వర్ రావులు అన్నారు. గ్రామ పెద్దలు శనివారం పట్టణమంతా కలియతిరిగి దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా తొలగింపుకి సహకరించాలని కోరారు. పాడేరు శాసనసభ్యులు వారి అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ వారు స్థానిక అధికారులకు దుకాణ సముదాయాలు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు రెండు మూడు రోజులు అవకాశం ఇవ్వాలని సూచించారు. ఈ సదవకాశాన్ని మండల కేంద్రంలో ప్రతి ఒక్క వ్యాపారస్తులు, గృహస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

వైసిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ గా షేక్ నిషార్

విశాలాంధ్ర-కురుపాం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ గా జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్ ను నియమిస్తూ వైసిపి అదిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా షేక్ నిషార్ మాట్లాడుతూ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ గా నియమించేందుకు తన పేరు ప్రతిపాదించిన మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు ,మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించన పదవికి న్యాయం చేసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో యువత ను చైతన్య పరిచీ పార్టీ లో ఉత్సాహంగా పని చేసేలా తనవంతు ప్రయత్నం శక్తి వంచన లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

ఆకమ్రణాలు తొలిగింపు

విశాలాంధ్ర- జి.మాడు గుల: మండల కేంద్రంలో ఆక్రమణాలు తొలిగిస్తు న్నామని తహసీల్దార్ జి.రాజ్‌కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో 30 సెంట్లలో అక్రమాలను తొలిగించి ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. మిగిలిన అక్రమదారులకు నోటీసులు జారిచేయడం జరిగిందని అన్నారు. వాటిని కూడ త్వరలో కూల్చివేసి స్థలాలను స్వాధీనం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లాడ రమణ సేవలు మరువలేనివి...



విశాలాంధ్ర-పాలకొండ : స్థానిక ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ అందరి చేత మన్ననలు పొంది మంచి ఉద్యోగిగా శనివారం ఉద్యోగ విరమణ(రిటైర్మెంట్) తీసుకుంటున్న అల్లాడ రమణ సేవలు మరువలేని వని ఏరియా ఆసుపత్రిలో అనేకమైన సేవలు రోగులకు అందించి నిరంతరము అందుబాటులో ఉంటూ ప్రజల చేత వైద్యుల చేత శభాష్ రమణ అనిపించుకున్నాడని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ జి నాగభూషణరావు కొనియాడారు రమణ లేని లోటు తీర్చలేనిదని ఆయన శేష జీవితం ఆనందమయంగా సాగిపోవాలని ఆకాంక్షించారు అనంతరము రమణ దంపతులకు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వైద్యులు జే రవీంద్రకుమార్ కడియం చిరంజీవి సోఫియా,బే వర శివప్రసాద్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు...రమణకు జర్నలిస్టులు సన్మానం....సీనియర్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు జె కామేశ్వరరావు ఆధ్వర్యంలో అల్లాడ రమణదంపతులకు ఘన సత్కారం నిర్వహించారు ఆయనతోపాటు మన జిల్లా చీఫ్ ఎడిటర్ అంపిలి శంకర్రావు అన్నాజీ తదితరులు ఉన్నారు.